క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రామన్నపేట : రామన్నపేట 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ ఎం.కోటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా రామన్నపేట, నీర్నెముల, దుబ్బాక, జనంపల్లి గ్రామాలతో పాటు, ఐడియల్ ఇండస్ట్రియల్ ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా మేకల రవీందర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల రవీందర్‌రెడ్డిని బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర సంస్థాగత ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఎన్నికల అధికా రి గీతామూర్తి, జిల్లా సంవరచన అధికారి ఎం. జయశ్రీ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా కౌన్సిల్‌సభ్యుడిగా జూలూరు గ్రామానికి చెందిన పల్లెకాడి బస్వయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ఆత్మకూర్(ఎం) మండల అధ్యక్షుడిగా గజరాజు కాశీనాథ్



ఆత్మకూరు(ఎం): బీజేపీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గజరాజు కాశీనాథ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. చెప్పారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే ఇళ్లు నిర్మించాలి

తుర్కపల్లి : ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారమే ఇళ్లు నిర్మించుకోవాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెందిన స్థలాలను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం వీరారెడ్డిపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎంపీఓ డి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు శైలజ, శ్రీనివాస్, ఆర్ఐ జహంగీర్, ఏఎస్‌ఓ శ్రీనివాస్, ఏఓ ఉమాశ్రీ, ఏఈఓ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

చెట్లు తొలగించొద్దని వినతి

మోత్కూరు : మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో గల చెట్లను తొలగించొద్దని కోరుతూ బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ఎం.ఉపేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆలయంలో చెట్లు తొలగించాలని ఆలయ కమిటీ చేస్తున్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, బీజేపీ జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్‌రెడ్డి, పోచం సోమయ్య, మధుసూదన్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చాతరాశి వెంకన్న, సామాజిక కార్యకర్త బిక్షపాటి గోవర్ధన్‌రెడ్డి, జినుకల దశరథ తదితరులు పాల్గొన్నారు.

సన్నాలను కొనుగోలు చేయాలి

గుండాల : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ సీలిమకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ నూనెగూడెం గ్రామ ఐకేపీ సెంటర్‌లో సుమారు 80 బస్తాల సన్న ధాన్యం పోసి ఆరబెట్టి 15 రోజులు దాటిన తూకం వేయడం లేదని ఆరోపించారు. తక్షణమే సన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం ఇస్తామన్న రూ. 500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఆయన వెంట సీపీఎం నాయకులు, పలువురు రైతులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగాభవానీ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దూదిమెట్ల సైదులుయాదవ్, పెద్దగొల్ల దండిగ పరమేష్, అవిరాల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్, మేకల మల్లేష్, దండిగ పాండు, బైకాని నరసింహ, దూదిమెట్ల కృష్ణయ్య, కల్లూరి నరసింహ, దండిగ రమేష్, మహేష్, శివ, నర్సింహ, మేకల నరేష్, పావిరాల శివ తదితరులు పాల్గొన్నారు .

రోహింగ్యాలను తరలించాలి


మోత్కూరు : అక్రమంగా వలస వచ్చి ఉంటున్న రోహింగ్యాలను భారత్ నుంచి తరలించాలని కోరుతూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్, పోలీస్ స్టేషన్లలో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్, యాదవ్ బీజేపీ మోత్కూరు మండల ఇన్‌చార్జ్ ఏనుగు జితేందర్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, వేముల దశరథ, పైళ్ల సతీష్, నాయిని ఉపేందర్, జినుకల దశరథ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వాటర్ ట్యాంకులు

- పెచ్చులు ఊడి బయటకు కనిపిస్తున్న ఇనుప చువ్వలు
- నేటికీ ఆ ట్యాంకుల నుంచే నీటి సరాఫరా
- భయాందోళనలో ప్రజలు



ముశిపట్లలో ధ్వంసమైన వాటర్ ట్యాంక్ మెట్లు



దాచారంలో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్

మోత్కూరు : మండలంలోని పలు గ్రామాల్లో దశాబ్దాల క్రితం నిర్మించిన తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. మండలంలోని ముశిపట్ల, దాచారం, పాలడుగు, దత్తప్పగూడెం, పాటిమట్ల, అనాజిపురం, సదర్శాపురం గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను మూడు దశాబ్దాల క్రితం 40వేల నీటి సామర్థ్యంతో నిర్మించారు. ప్రస్తుతం ఆ నీటి ట్యాంకులు శిథిల దశకు చేరాయి. ట్యాంకు అడుగు భాగం, పిల్లర్లు పలుచోట్ల పెచ్చులు ఊడిపోయి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. అయినా నేటికి ఆ వాటర్ ట్యాంకుల నుంచే గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతున్నాయి. మిషన్ భగీరథ జలాలను సైతం ఈ ట్యాంకులకు ఎక్కించి ప్రజలకు తాగు నీటి సరఫరా చేస్తున్నారు. దీంతో ట్యాంకులు ఎప్పుడు కూలిపోతాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. శిథిల దశకు చేరిన వాటర్ ట్యాంకులు ఎక్కి శుభ్రం చేయడానికి సైతం పంచాయతీ సిబ్బంది వెనకడుగు వేస్తుండడంతో ఏళ్లుగా వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం లేదని పలువురు వాపోతున్నారు. ముశిపట్లలోని వాటర్ ట్యాంకు సిమెంటు మెట్లు పెచ్చులూడి ధ్వంసమయ్యాయి. ట్యాంకు పైకి ఎక్కి శుభ్ర పరచడానికి ఆస్కారం లేకుండా పోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ట్యాంకులను పరిశీలించి శిథిలావస్థకు చేరిన తాగునీటి ట్యాంకులకు మరమ్మతులు చేయాలని, లేదంటే కూల్చి వేసి వాటి స్థానంలో నూతన ట్యాంకులు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతులు చేయించాలి



మా గ్రామంలోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు శిథిల దశకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియక భయాందోళన చెందుతున్నాం. ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే అధికారులు గుర్తించి ట్యాంకు పరిస్థితిని పరిశీలించాలి. అవసరమైతే ట్యాంకును తొలగించి దాని స్థానంలో మరో ట్యాంకు నిర్మించాలని కోరుతున్నాం.

– దొంతరబోయిన మురళీ, దాచారం

ట్యాంకు మెట్లు కూలిపోయాయి



మా గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకు మెట్లు కూలిపోయి ఏడాది కావస్తుంది. ట్యాంకు ఎక్కే అవకాశం లేక పోవడంతో ట్యాంకును శుభ్ర చేయడం లేదు. ప్రస్తుతం ఆ ట్యాంకు నుంచి సరఫరా అయ్యే మిషన్ భగీరథ నీటినే తాగుతున్నాం. ట్యాంకుకు మెట్లు ఏర్పాటు చేసి శుభ్ర పరచాలని కోరుతున్నాం.

– తొంట మల్లమ్మ, ముశిపట్ల

శిథిల ట్యాంకులను గుర్తించాం

మండలంలోని పలు గ్రామాల్లో న్న శిథిల దశకు చేరుకున్న వాటర్ ట్యాంకులను గుర్తించాం. మరమ్మతులు చేయాల్సిన ఏడు ట్యాంకులను పరిశీలించి ఉన్నాతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే వాటర్ ట్యాంకులకు మరమ్మతులు చేయిస్తాం.

– అనూష, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



సమావేశంలో పాల్గొన్న వామపక్ష నాయకులు

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో బట్టు రామచంద్రయ్య అధ్యక్షతన పౌర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్దన్, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ సభ్యులు కె ఉప్పలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు కాశపాక మహేష్ మాట్లాడుతూ మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసీ గిరిజనులను కాల్చి చంపుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో పంగ రవి, విరసం సభ్యులు చిన్నయ్య, డీటీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైలారం సత్తయ్య, పీఎంసీ అధ్యక్షుడు సిరిపంగ శివలింగం, శీలం స్వామి, ఇటుకల దేవేందర్, ఎఐకేఎంఎస్ మామిడాల బిక్షపతి, సామ మల్లారెడ్డి, అశోక్, బాల్ రాజు, కొండమడుగు నర్సింహ పాల్గొన్నారు.

యువత అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు వివేక్, బీర్ల అయిలయ్య

రాజాపేట : యువకులంతా అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. మంగళవారం మండలంలోని రేణికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని అన్నారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నీరటి బాలనర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, రాఘవరెడ్డి, డాక్టర్ భరత్‌కుమార్, తహసీల్దార్ కవిత, మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ, ఎంపీటీసీ బొద్దుల మౌనిక పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం సింగిల్ విండో చైర్మన్ మొగులుగాని మల్లేషం ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు కుళ్ల సిద్దులు, కుండె సంపత్, పేరపు కృష్ణ, శేఖర్, కుమార్, మహేష్, సుధాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

బీబీనగర్: ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శ్రీరాములు, సునిత, గణేష్, నరసింహ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



చెక్ డ్యామ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని ఉప్పలపహాడ్ వద్ద బిక్కేరు వాగులో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులను మంగళవాంర ఆయన ప్రారంభించి మాట్లాడారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. బిక్కేరు వాగులో అడుగడుగునా చెక్‌డ్యామ్‌లు నిర్మించి సాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఈఈ పోచమల్లు, డీఈ బాలకృష్ణ, ఏఈ అభిరామ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ బండ హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



రాజాపేట : కొనుగోలు కేంద్రం సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి



ఆత్మకూరు(ఎం) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

రాజాపేట : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రేణిగుంట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ చింతలపురి భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ అనిత, ఆర్ఐ రమేష్, నర్సింహులు, పీఏసీఎస్ సీఈఓ శేఖర్, చింతలపురి వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ కృష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. లారీలు రావడం లేదని రైతులు తెలపగా లారీల కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. రోజుకు రెండు లారీల చొప్పున కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఆయన వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ నరహరి, డైరెక్టర్ తా ల్లపెల్లి స్వామి తదితరులు ఉన్నారు.

బీబీనగర్: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆ యన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వలు, తరలించిన ధాన్యం, కాంట వేసిన ధాన్యం, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నీటి వసతి, నీడ సౌకర్యం కల్పించాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ తహసీల్దార్ భగత్, ఆర్ఐ వెంకటరెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు బిచ్యానాయక్, లోడే రఘు, ఎనుముల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని రాస్తారోకో



రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతున్న బీసు చందర్ గౌడ్

ఆత్మకూరు(ఎం): రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేసస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయన్నారు. దీంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోడె భిక్షపతి, నాయకులు కోరె వెంకన్న, కోల సత్తయ్య, గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

మోటకొండూర్: మండలంలోని మేడికుంటపల్లి గ్రామంలో గ్రామ దేవతల పండుగలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా దుర్గామాత ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పన్నాల బాయమ్మ, సబిత, పన్నాల రితిక, పన్నాల సౌజన్య, కావ్య, అనిత, కవిత, సంధ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు నూతన వరి వంగడాలు వాడాలి



భూదాన్‌పోచంపల్లి : మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త రాములు



తుర్కపల్లి : మాదాపూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న చైతన్య



సంస్థాన్ నారాయణపురం: మాట్లాడుతున్న శాస్త్రవేత డాక్టర్ ఎల్. కృష్ణ

భూదాన్‌పోచంపల్లి : రైతులు నూతన వరి వంగడాలు వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ వి.రాములు, డాక్టర్ వై. చంద్రమోహన్, డాక్టర్ బాలచంద్ర అన్నారు. మంగళవారం పోచంపల్లి పరిధిలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరానికి 60కిలోల ఎంటీపీ వాడాలని సూచించారు. వరికొయ్యలను కాల్చకుండా భూమిలోనే దున్నాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులను విరివిరిగా వాడాలని సూచించారు. గట్టితాలును సమస్యను అధిగమంచడానికి మూసీ పరివాహకంలో అనువైన ఆర్ఎన్ఆర్ 28361 రకానికి చెందిన నూతన వంగడాలను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, రేనిగుంట్ల లాలయ్య, భువనగిరి ఏడీఏ వెంకటేశ్వర్‌రావు, ఏఓ శైలజ, ఏఈఓలు ప్రియాంక, శ్వేత, నరేశ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

తుర్కపల్లి : మండలంలోని మాదాపూర్, వాసాలమర్రి గ్రామాల్లో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య, డాక్టర్ రమ్యశ్రీ, విక్రమ్, స్వప్న, రాజ్‌గురు, డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఏఈ ఉమాశ్రీ, ఏఈఓలు తిరుమలరావు, జెస్సీ, రాకేష్, దివ్య పాల్గొన్నారు.

సాగులో యూరియా వాడకం తగ్గించాలి

సంస్థాన్ నారాయణపురం: రైతులు పంటల సాగులో యూరియా వాడకం తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేతలు డాక్టర్ ఎల్. కృష్ణ , డాక్టర్ స్పందన్ భట్‌లు అన్నారు. మండలంలోని సర్వేల్ గ్రామంలో మంగళవారం రైతు ముగింట్లో శాస్త్రవేతలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. సాగులో పాటించాల్సిన ఆధునిక పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వర్షితరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ దొటి నారాయణ, శేఖర్ రెడ్డి, బిచ్యానాయక్, రఘు, ఏఈఓలు నవ్య, శివకుమార్, శశిబిందు, అనురాధ, సైదులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

బొమ్మలరామారం : సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు శకుంతల దేవి, తేజశ్విని, ఉపేందర్ రెడ్డి, శ్వేత, లక్ష్మి పూజ, భారతి అన్నారు. మండలంలోని మైలారం, హాజీపూర్, రామలింగంపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయం, సాగు నీటి ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శాంతి నిర్మల, ఏఈఓలు వెంకటేష్, మౌనిక రెడ్డి, రాజశేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న అండెం సంజీవరెడ్డి

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాలయంలో మంగళవారం నిర్వహించిన చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ నెల 20లోపు అన్ని కమిటీలు పూర్తవుతాయని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ ఇన్‌చార్జ్‌లు పులి అనిల్, ధన్వంతి మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మాజీ ఎంపీపీలు చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, గుత్తా ఉమాదేవి, వి.బుజ్జి, మాజీ జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పబ్బు రాజు, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, మండల అధ్యక్షుడు కరంటోతు శ్రీనివాస్ నాయక్, బోయ దేవేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

ఆలేరు: పట్టణ కేంద్రంలో గల చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ రజక సంఘం అధ్యక్షుడు తునికి దశరథ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐ రజికర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి అజయ్, నరేందర్, రవి, భాస్కర్ ఉన్నారు.

గొర్రెల షెడ్డు నిర్మాణంపై విచారణ

బొమ్మలరామారం : మండలంలోని ఖాజీపేట్ గ్రామంలో ఓ వ్యక్తి నిర్మించుకున్న గొర్రెల షెడ్డు నిర్మాణం పై గ్రామస్తులు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై ఎంపీఓ శ్రీ మాలిని మంగళవారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి విచారణ చేశారు. గ్రామసభ నివేదికను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నరేందర్, నరేందర్, ప్రభాకర్, పాపిరెడ్డి, లక్ష్మ య్య, సంజీవరెడ్డి, కొడిమాల శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ప్రతినిధులు మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అడివయ్య, సూరపంగ ప్రకాష్, ఉపేందర్, స్వామి, లలిత, శ్రీహరి, శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని అరూరుకు గ్రామానికి చెందిన వెలిమినేటి శంకరయ్యకు మంజూరైన రూ.3 లక్షల ఎల్ఓసీని మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు కార్యక్రమంలో బండారి నరసింహారెడ్డి, పోలేపాక చెమ్మయ్య, పోలేపాక చంద్రయ్య, ఆవుల సత్యనారాయణ,పోలేపాక యాదయ్య, విష్ణుమూర్తి, ఆవుల అంజయ్య, బుర్ర మల్లేశ, బత్తిని వెంకటేష్, మర్రి నాగరాజు, జనుకల ఉదేష్, వేముల ఎట్టయ్య ,మీసాల మచ్చ గిరి, కసరబోయిన అంజయ్య, బైండ్ల అచ్చయ్య పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి

మోటకొండూర్: పిడుగు పాటుకు రెండు గేదెలు మృతి చెందిన ఘటన మండలంలోని చాడ గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చాడ గ్రామానికి చెందిన గుర్రాల కిష్టయ్య తనకున్న గేదెలను వ్యవసాయ బావి వద్ద చెట్టుకు కట్టేసి వచ్చాడు. సోమవారం రాత్రి సమయంలో ఈదులు గాలులు, వర్షంతో పాటు పిడుగులు పడడంతో చెట్టుకు కట్టేసి ఉన్న రెండు పాడి గేదెలు మృతి చెందాయని తెలిపాడు. వాటి విలువ రూ. 2లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

కుక్కల దాడిలో 11 గొర్రెలు మృతి

మోటకొండూర్: కుక్కల దాడిలో 11 గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని చాడ గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్ల బాలనర్సయ్య తనకున్న గొర్రెలను కొట్టంలో తోలాడు. అర్ధరాత్రి సమయంలో గొర్రెలపై కుక్కలు దాడి చేయడంతో 11 గొర్రెలు మృతి చెందాయి.

అందాల పోటీలను వ్యతిరేకించాలి

వలిగొండ : స్త్రీలను అవమానపరిచే విధంగా నిర్వహించే అందాల పోటీలను వ్యతిరేకించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. మంగళవారం మండ లకేంద్రంలో నిర్వహించిన ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మత్స్యరాణి, గర్దాసు నర్మద, కూర మంగమ్మ,వేముల లలిత, నాగలక్ష్మి, సిర్పంగి స్వప్న, ఐలమ్మ, నర్మద పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

భువనగిరిటౌన్ : పట్టణంలోని తిరందాసు గోపి మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీఐటీయూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను మంగళవారం సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ పాషా,గొరిగె సోములు, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, సురేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

భువనగిరి: టెన్త్ ఫలితాల్లో 583 మార్కులు సాధించిన పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని అక్షయను మంగళవారం జేవైజీ ఫౌండేషన్ అధినేత జడల యశీల్‌గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల జలంధర్‌రెడ్డి, డైరెక్టర్ పురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని కుర్రారం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఎర్రగుంట అంజలి తో పాటు పలువురు విద్యార్థులను మంగళవారం ఎంఈఓ చందా రమేష్ సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పరమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నంద శ్రీలత పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాలు అందజేత

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ఆలేరు సింగిల్‌విండో చైర్మన్ బీస కృష్ణం రాజు మంగళవారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఉత్తమ మార్కులు సాధించిన సాయి ప్రసన్నకు రూ. 10వేలు , నవ్యశ్రీకి రూ. 5వేలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ నవనీత, పోలేపల్లి స్వామి, బబ్బూరి సత్యనారాయణ, యాగమాటి వెంకటరెడ్డి, వడ్డెపల్లి సుదర్శన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.